# వంద శాతం ఓటరు నమోదే లక్ష్యం : ఆర్డీవో

**పెద్దశంకరంపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త:**
రెండు రోజుల ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు నారాయణఖేడ్ ఆర్డీవో వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సూపర్ వైజర్లకు, బూత్ స్థాయి అధికారులకు ఓటరు నమోదుపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు శాతం పెంపే లక్ష్యంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ, ఓటరు జాబితాలో పేరు లేని వారు, తొలగించబడిన వారు కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6, మరణించినా, తొలగించాలన్న ఫారం-7, మార్పులు చేర్పులకు ఫారం-8 లను బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రేసీ బాయి, ఆర్ఐ శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

# బిజెపి మండల అధ్యక్షుడు మృతి

**నివాళులర్పించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

**నార్సింగి, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నార్సింగి మండల బిజెపి అధ్యక్షుడు కుర్రాల మహంకాళి (45) ఆదివారం ఉదయం మృతి చెందాడు మండల బిజెపి శాఖ అధ్యక్షులుగా పనిచేసి పార్టీ ప్రతిష్టతకు ఎంతో కృషి చేసిన గుర్రాల మహంకాళి మృతిచెందడం బిజెపి వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయి. విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు నార్సింగికి చేరుకొని మహంకాళి పార్థివ దేహంపై పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. మహంకాళి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక బిజెపి నాయకులు బాల్‌రెడ్డి, కిరణ్, చంద్రశేఖర్, కుమ్మరి లక్ష్మణ్, రాజూరి గురుపాదంతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా తదితరులు

## ఓటరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**నర్సాపూర్, ఆగస్టు 27,ప్రభాతవార్త:** ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం ఆయన నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు ను నమోదు పొందాలని ఏ ఒక్కరు కూడ ఓటు నమోదు చేసుకోవడం మర్చి పోకూడదని అన్నారు.ఓటరు నమోదు జాబితాలో గతంలో ఒకే పేరు మీద డబుల్ పేర్లు ఉంటే వాటిని తొలిగించాలని ఒకరి ఫొటో వద్ద మరొకరి పేరు ఉన్నట్లైతే తొలిగించాలని ఏవరైనా చనిపోయిన వారుంటే వారి పేర్లను జాబితాలో నుండి తొలిగించాలని బివోలకు ఆయన సూచించారు. దీనికి ప్రజలు సహకరించి బాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహశీల్దార్ కమలాద్రి,సీనియర్ అసిస్టెంటననాగరాజు, రెవెన్యు సిబ్బంది తదితరులున్నారు.

## వర్షాలకు ధ్వంసమైన రోడ్లు..ఇబ్బందుల్లో ప్రజలు



ఎల్లమ్మదేవాలయం సమీపంలో కొట్టుకుపోయిన రహదారి దృశ్యం

**అక్కన్నపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త :** ఇటీవల కురిసన భారీ వర్షాలకు గురై కకావికలమైన నేపథ్యంలో అక్కన్నపేట మండలంలో సైతం రహదారులు అస్తవ్యస్థంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో అక్కన్నపేట మండలంలోని ఎల్లమ్మదేవాలయ ం సమీపంలోని రహదారి పూర్తిగా ధ్వంసమైంది. ప్రధాన రహదారి అయిన హుస్నాబాద్ నుండి స్టేషన్ జనగాంకు వెళ్లే ప్రధాన రహదారి వరదలకు తెగిపోయి విధ్వంసమైంది. ప్రయాణీకులు ఆటంకం ఇబ్బంది లేకుండా ఆర్అండ్‌బి అధికారులు సత్వరమే మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు వేడకుంటున్నారు. ఇదిలా ఉండగా గత నెలలో కురిసిన భారీ వర్షాలకు రహదారులు తెగిపోయి ప్రయాణీకులకు ఇబ్బందిగా మారి ప్రమాదాలకు నెలవుగా మారినప్పటికి ఇంతవరకు రహదారి భవనాలశాఖ అధికారులతో పాటు పంచాయితీరాజ్‌శాఖ అధికారులు పట్టించుకుని మరమ్మత్తులు చేయాల్సి ఉన్నా ఇంతవరకు అలాంటివి చేయకపోవడంతో ప్రయాణీకులు అవస్థలు పడుతతున్నారు.ఇప్పటికైనా ప్రధానరహదారితో పాటు ఆయ్యాగామాల రహదారులకు మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీష్‌బాబు



పట్టణంలో స్టీల్‌బ్యాంకును ఆరంభిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార :** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మిషన్ డైరెక్టర్ ఆదేశానుసారం హుస్నాబాద్ పట్టణంలో మెప్మా సహకారంతో మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్‌ను ఆదివారం హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ ఆకుల రజితవెంకన్న, వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కమిషనర్ రాజశేఖర్, మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ముత్యాలు పాల్గొన్నారు.

## ముస్లింలకు పెద్దపీట వేస్తున్న సిఎం కెసిఆర్ : మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హిందు, ముస్లింలు ఎలాంటి గొడవలకు తావివ్వకుండా బాయ్ బాయ్ అన్నట్లు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నామని మంత్రి హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని నిమ్రా గార్డెన్‌లో ఆదివారం మ ంత్రి హరీష్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి హరీష్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించి మాట్లాడారు. సిద్దిపేటలో 2600 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టగా అందులో ముస్లింలకు 650 కేటాయించమన్నారు. మైనార్టీబంధు కింద రూ. లక్ష ఆర్థికసహాయం, షాదిముబారక్ అందివ్వడం జరుగుతుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ కంటే తెలంగాణలో ముస్లింలు సంఖ్య తక్కువలో ఉన్న బడ్జెట్ లో మాత్రం పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. మైనార్టీల సంక్షేమానికి అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృతనిశ్చయంతో పని చేస్తున్నారని తెలిపారు. హిందువులకు బతకమ్మ చీరల పంపిణీలాగే మైనార్టీలకు రంజాన్‌కు తోపా అందివ్వడం జరుగుతుందన్నారు. హైదారాబాద్ తర్వాత సిద్దిపేటలోనే హజ్ హౌస్, దేశంలోనే మొదటి షాదిఖాన సిద్దిపేటలోనే నిర్మించమన్నారు. సామాజిక సేవలో ముందుంటున్న అతిక్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరిని తప్పకుండా గుర్తిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయిరాం, కొండం సంపత్‌రెడ్డి, ఫక్రొద్దీన్, రాధాకృష్ణశర్మ, జావిద్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

# తెలంగాణలో కాంగ్రెసోళ్లు అధికారంలోకి వచ్చేదే లేదు

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**



మంత్రి హరీష్‌రావుకు ఏకగ్రీవ తీర్మానాలు అందజేస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
కాంగ్రెసోళ్లు డిక్లరేషన్ మీద డిక్లరేషన్ చేస్తున్నారు.. వాళ్లనోటికి మొక్కాలి..వాళ్లు తెలంగాణలో అధికారంలోకి వచ్చేది లేదు సచ్చేదిలేదని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేటలోని కొండా భూదేవి గార్డెన్‌లో ఆదివారం బీడీ టెకేదార్లకు నూతన పింఛను మంజూరు, దివ్యాంగులకు పింఛన్ల పెంపు పత్రాల పంపిణీ, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగ క్రమబద్ధీకరణ ఉత్తర్వుల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సొంత రాష్ట్రం కర్ణాటకలో మొదట డిక్లరేషన్ చేసి ఇక్కడ తర్వాత డిక్లరేషన్ చేయాలన్నారు. తెలంగాణలో మాత్రం అంత ఇస్తాం ఇంత ఇస్తాం అని నోటికి ఏదోస్తే అదే మాట్లాడుతున్నారని విరుచకపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో వెయ్యి రూపాయాల పింఛన్ ఇస్తున్నారని తెలిపారు.బండి సంజయ్ జీహెచ్ఎంసి ఎన్నికల్లో బండి పోతే బండి ఇస్తామని చెప్పారని గుర్తు చేసి ఇప్పటికీ బండి లేదు గుండు లేదన్నారు. దేశంలో దివ్యాంగులను గౌరవించిన ఒకే నాయకుడు కెసిఆర్ అని ఒక్కొక్క వికలాంగుడు ఒక్కొక్క కెసిఆర్ కావాలన్నారు. సిఎం కెసిఆర్ దివ్యాంగుల అత్మగౌరవం పెంచారని తెలిపారు. రాష్ట్రంలో 5,05,225 మంది దివ్యాంగులు ఉన్నారని, వారు అడగకున్నా పెన్షన్ పెంచి ఇస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. గృహలక్ష్మీ పథకంలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. కెసిఆర్ మూడోసారి సిఎం కావాలని దీవించాలన్నారు.మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కూర రఘోత్తంరెడ్డి, యాదవరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎఫ్‌డిసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**ఏకగ్రీవ తీర్మానాల అందజేత**

సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్నగుండవెల్లి, ఇరుకోడు మదిర హనుమంతుపల్లి, సిద్దిపేట పట్టణ హనుమాన్‌నగర్ ముదిరాజ్‌సంఘాలు మంత్రి హరీష్ రావుకే మద్దతు అంటూ ఆదివారం ఏకగ్రీవ తీర్మారాలు అందజేశారు.క్యాంపు కార్యాలయంలో మంత్రి హరీష్ రావుకు ఏకగ్రీవ తీర్మానాలు అందజేశారు. తామంత మంత్రి వెంటే ఉంటామని జై కొట్టారు. సిద్దిపేట నియోజకవర్గంలో మంత్రి హరీష్‌రావుకే మద్దతూ అంటూ ఏకగ్రీవ తీర్మానాలుచేస్తూ అందజేస్తున్నారు. అలాగే సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల, రావురుకుల గ్రామాల్లో పలు కుల సంఘాలు ఏకగ్రీవ తీర్మాణాలుచేసి మంత్రి హరీష్‌రావు తీర్మాన పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భుయన్

## బిజెపితోనే అన్ని వర్గాలకు సమ న్యాయం

**అస్సాం ఎమ్మెల్యే భుయన్**

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** బిజెపితోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని అస్సాం ఎమ్మెల్యే అమీర్‌కేఆర్ భుయన్ అన్నారు. ప్రవాస్ అభియాన్‌లో భాగంగా అదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి అనే తెలిపారు. ఈనెల 20 నుంచి 27 వరకు సిద్దిపేట నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నామన్నారు. దేశంలో ప్రధాని మోడీ నాయకత్వంలో ప్రజలకు మంచి పాలన అందుతుందన్నారు. రాష్ట్రంలో 10 యేండ్ల సిఎం కెసిఆర్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు. సిఎం కెసిఆర్ ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి చేత గానీ హామీలు ఇస్తూ అధికారంలోకి రాగానే మొండి చెయి చూపుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాటి బిజెపికి పట్టం కట్టాడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు వంగ రాంచంద్రరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మల్లేశం యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో బిజెపి జండా ఎగరడం ఖాయం

**బిజెపి బీదర్ ఎమ్మెల్యే శైలేంద్ర ధుబులే**



మాట్లాడుతున్న శైలేంద్ర ధుబులే

**జహీరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:**
రానున్న శాసనసభ ఎన్నికల్లో జహీరాబాద్ శాసన సభపై భారతీయ జనతా పార్టీ రెపరెపలాడటం తధ్యమని బీదర్‌సౌత్ బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ శైలేంద్ర ధుబులే అన్నారు. ఆదివారం పట్టణంలోని బసవ మండపంలో బిజెపి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శైలేంద్రధుబులే మాట్లాడుతూ జహీరాబాద్ శాసనసభపై తొలి మారు భారతీయ జనతా పార్టీ ఎగరబోతోందని పేర్కొన్నారు.నిమ్జ్‌కు కేటాయించిన భూమిలో ఇంత వరకు ఒక్క పరిశ్రమను కూడా ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వ విఫలం కాదా అని ప్రశ్నించారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా వేరే ప్రాంతం వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. చెరుకు రైతుల బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలు ముంచుకు వస్తున్నందున పాలకులు ఇగో బిల్లులు ఇప్పిస్తాం, ఆగో ఇప్పిస్తాం అని మాయమాటలు చెబుతూ రైతులను దగా చేస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. జహీరాబాద్ మున్సిపల్ కాల పరిమితి ముగిసి సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికలు నిర్వహించకపోవడం విచారకరమని దుయ్యబట్టారు. నారింజ ప్రాజెక్టు నుంచి వ్యవసాయానికి సాగునీరందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని మండిపడ్డారు. రానున్న శాసన సభ ఎన్నికను పురష్కరించుకుని జహీరాబాద్ స్థానం నుంచి అభ్యర్థిని అధిష్ఠానం నిర్ణయిస్తుందని ఓ ప్రశ్నకు బదులిచ్చారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామచందర్ రాజనర్సింహా, జిల్లా అధికార ప్రతినిధి చింతల్‌ఘట్ సుధీర్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్, నియోజక వర్గ కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, నాయకులు విజేందర్ రెడ్డి, మల్లికార్జున్‌పాటిల్, అడివన్న, బక్కయ్య గుప్తా, కే వీరారెడ్డి, నరేష్‌పాటిల్, సోమ అనిల్ పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు,కార్యకర్తలు

## రాష్ట్రంలో కెసిఆర్‌ది అరాచక,అవినీతి పాలన

**-బిజెపి శాసనసభ్యులు శశాంక్‌త్రివేది**

**హుస్నాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అరాచక, అవినీతి పాలన రాజ్యమేలుతోందని కూతురు కవిత లిక్కర్ కుంభకోణంలో జైలుకు వెళ్లడం ఖాయమని ఉత్తరప్రదేశ్ రాష్ట్రం శాసన సభ్యులు శశాంక్‌త్రివేది వ్యాఖ్యానించారు.పట్టణంలో ఆదివారం బిజెపి ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ గౌరవెల్లి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని కూర్చుని నిర్మిస్తానని చెప్పి పదేళ్ల గడిచినా ఇంతవరకు పూర్తికాని ప్రాజెక్టు విషయంలో స్థానిక శాసనసభ్యుని వైఫల్యం కాదా అని ప్రశ్నించారు.అలాగే తన కూతురు కవిత అక్రమ సంపాదన కోసం లిక్కర్‌మాఫియాతో కుమ్మకై డబ్బులను చేతులు మార్చిన దానిలో జైలుకు వెళ్లడం ఖాయమని శశాంక్‌త్రివేది హెచ్చరించారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు ఒక్కటేనని చెపుతూ వారికి ఓట్లు వేస్తే తెలంగాఆణలో బిఆర్ఎస్‌కు వేసినట్లేనని స్పష్టం చేశారు.రాబోయే ఎన్నికలలో హుస్నాబాద్ నియజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని శశాంక్‌త్రివేది ప్రకటించారు.కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు,లక్కిరెడ్డి తిరుమల,నాగిరెడ్డి విజయ్‌పాల్‌రెడ్డి, గొల్లపల్లి వీరాచారి, చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, కర్ణకంటి నరేష్ పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో వెలుగులు జిగేల్

**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రూపురేఖలు మారిపోయాయని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి వద్ద హైమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం ఎటు చూసినా జిగేల్ మనే వెలుగులతో నిండిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్ చుట్టూ రింగ్‌రోడ్డు అందుబాటులోకి వచ్చిందన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. సిఎం కెసిఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి సాధ్యమైందని, రానున్న ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ను లక్షా 50వేల ఓట్ల మెజార్టీతో మరోసారి గెలిపించి ముఖ్యమంత్రిగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మతీన్, నాయకులు బీరయ్య, స్వామిచారి, కురుమ సంఘం అధ్యక్షుడు యాదగిరి, నర్సింలు, ఐలయ్య, వెంకట్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



హైమాక్స్ లైట్లను ప్రారంభిస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న ముదిరాజులు

## అసెంబ్లీ టికెట్లు ఇచ్చిన పార్టీలకే ముదిరాజుల మద్దతు

**కొండపాక, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ముదిరాజులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించిన పార్టీలకే ముదిరాజుల మద్దతు ఉంటుందని ముదిరాజుల సంఘం మండల అధ్యక్షుడు జిగ్ర రాజు అన్నారు. ఆధివారం దుద్దెడలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యేలు, ఎంపిలుగా, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలన్నారు. ముదిరాజులను విస్మరించిన పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ ఇటివల్ల ప్రకటించిన 115 స్థానల్లో ఒక్క అసెంబ్లీ స్థానం కూడా ముదిరాజులకు కెటాయించకపోవడం బాధకరమన్నారు. ముదికాజుల మద్దతు కావాలంటే అసెంబ్లీ టికెట్‌లు కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్, నర్సింలు, కొండల్, భాస్కర్, సుదర్శన్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని గెలిపించడానికి కృషి చేయాలి

**గజ్వేల్ ఇన్‌చార్జి ప్రవాస్ బోయర్**

**కొండపాక, ఆగస్టు 27, ప్రభాతవార్త :** బిజెపిని గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి, మహారాష్ట్రలోని వార్ధా నియోజకవర్గం నుండి ప్రవాస్‌గా వచ్చిన ఎమ్మెల్యే పంకజ్ రాజేష్‌బోయర్ అన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలన్నారు. శనివారం దుద్దెడ వైష్ణవి గార్డెన్‌లో ఉమ్మడి కొండపాక మండలం బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఉమ్మడి కొండపాక అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఇచ్చి నేరవేర్యని హామిలే బిజెపికి ప్రచారస్త్ర లన్నారు. సీఎం కేసీఆర్ అబద్దపు హామిలను ఇచ్చి నేరవేర్చలేక మోసం చేస్తున్నడన్నారు. నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో పనిచేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కృషిచేయాలని సూచించారు. గజ్వేల్ నియోజవర్గం రాజకీయ పరిస్థితులను ఆడిగితెలుసుకున్నారు. బిఆర్ఎస్‌కు బిజెపికి మధ్య ఎలాంటి పొత్తుల కలయిక ఉండదన్నారు. ప్రజలను అయోమయంలో పడేయడనికే కాంగ్రెస్ పార్టీ పనిగట్టుకొని ప్రచారం చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్లు ఎల్లు రామ్‌రెడ్డి, దారం గురువారెడ్డి,నాయకులు కప్పెర ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు నలగామ శ్రీనివాస్, కార్యదర్శి కుడిక్యాల రాములు, పూదురి నందన్‌గౌడ్, నాయకులు సాయిబాబా, కో కన్వీనర్లు మహేష్, సురేష్, చేకూరి అనుష, గడ్డమీది రామస్వామి, పూల్లూరి నగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు ఖాయం

**ఉత్తర్‌ప్రదేశ్ ఎమ్మెల్యే రాజేశ్వర్‌సింగ్**



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌సింగ్, మురళీయాదవ్, మల్లేష్‌గౌడ్, తదితరులు

**నర్సాపూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్నందున మరోసారి ప్రజలను సిఎం కెసిఆర్ అబద్దాల మాటలతో మోసం చేస్తున్నారంటూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడటం ఖాయమని ఉత్తర్ ప్రదేశ్ లక్నో జిల్లా సరోజ్‌నగర్ ఎమ్మెల్యే రాజేశ్వర్ సింగ్ అన్నారు.బిజెపి ఎమ్మెల్యే రాజేశ్వర్‌సింగ్ వారం రోజులుగా మెదక్ జిల్లా నర్సాపూర్ మండలాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటు వివిధసమస్యలపై నాయకులతో ప్రజలతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవాస్ వర్క్ షాప్‌ను నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌సింగ్ విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు, పిల్లలకు,వృద్ధులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనంత క్రైమ్ రేట్ తెలంగాణాలో చాలా పెరిగిందని ఆయన అన్నారు. సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని తెలిపారు. త్వరలో కెసిఆర్ పాలనకు చరమగీతం పాడటం ఖాయమని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పాఠశాలలో మరుగుదొడ్లు, తరగతి గదులు లేక ధీనవస్థలో ఉన్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పేపర్ లీకేజిల పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు రైతులు పూర్తిగా పంటల్లో నష్టపోయారని వారికి ఇప్పటి వరకు ఎలాంటి పంట నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడిచిన ఎక్కడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పర్తి చేయలేరని ఆయన మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకే నాణెం లాంటివని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలో 12 లక్షల మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లు ఉచితంగా పంపిణీ చేశామని, రెండున్నర లక్షలమందికి ముద్రలోన్ ఇచ్చామని ఆయన గుర్తు చేశారు.రానున్న రోజుల్లో తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని దీనికి ప్రజల ఆశీర్వాదం ఉండాలని కాగా నర్సాపూర్ నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగురవేయడం ఖాయమన్నా ధీమాను ఆయనవ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజేశ్వర్ సింగ్ తో కలిసి నర్సాపూర్‌లో భారీర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్టటన కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాసన మల్లేసగౌడ్ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుల పాపగారి రమేష్‌గౌడ్, నాయకులు బుచ్చేస్‌యాదవ్, ఎరుకలి యాదగిరి, ప్రసాద్, బిజెపి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గుండం శంకర్, బాల్‌రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ డిక్లరేషన్లతో బిఆర్ఎస్‌లో వణుకు

**టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం**

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ విడుదల చేస్తున్న డిక్లరేషన్లతో బిఆర్ఎస్ పార్టీకి వణుకు పడుతుందని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న అధారణ చూసి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్లు చేస్తుందన్నారు. కర్ణాటక ప్రజలకు ఏమి ఇవ్వాలో తెలిసే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పితీరుతారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు రమేష్, యాదగిరి, రాజారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దరిపల్లి చంద్రం

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ఎం.ఎస్.జె క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో రోగుల సహాయకులకు అన్నదానం చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు ముజీబ్

బేగంబజార్, ఆగస్టు 27 ప్రభాతవార్త: టి.ఎన్.జి.ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్, అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారత్‌కే అన్మోల్ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ ఆద్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎస్.జె. ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 600వందలకు పైగా రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి దండ్రుల ఆశ్వీరాదంతో ప్రతి నెల నాలుగు సార్లు క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, జిల్లా కార్యానిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కె.శ్రీనివాస్, ఖాలీద్, వైదిక్, బి.శంకర్, ముఖీం ఖురేషీ, ఆసుపత్రి యూనిట్ అధ్యక్షురాలు అరుణ జ్యోతి, కార్యదర్శి శివకుమార్, సభ్యులు శేఖర్, నాలుగవ తరగతి యూనియన్ ఎం.ఎ ముజీబ్, .జిల్లా పి.ఆర్.ఓ మహ్మద్ వహిద్, ముస్తఫాషరీప్, మహ్మద్ హాబీబ్, చావుస్, రామకృష్ణరెడ్డి, ఉస్మాన్ అలీ పాల్గొన్నారు. కాగా ట్రెజరీ అండ్ అకౌంట్స్ సంచాలకులు కె.ఎస్.ఎన్.మూర్తిని కలిసి జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ వినతి పత్రం అందచేశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వరదరాజు, నాలగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్, యూనిట్ అధ్యక్షులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ప్రమాద బీమా బాండ్లు అందజేత



ఆటో డ్రైవర్లకు ఉచిత ప్రమాద బీమా బాండ్లు అంద చేస్తున్న ఎస్‌జీఎఫ్ ఛైర్మన్ శ్రీగణేష్

బేగంపేట ఆగస్టు 27, ప్రభాతవార్త : సాయం చేయాలనే తలంపు ఉండాలే గానీ ఎలాంటి వారికైనా ఏ విధంగా నైనా సహాయం చేయవచ్చని నిరూపిస్తున్నారు ఎస్ జీ ఎఫ్ ఛైర్మన్ శ్రీగణేష్. కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధిలో ఆయన చేపట్టిన కార్యక్రమాలు స్పష్టం చేస్తున్నాయి. పేద మహిళలు వారి కాళ్లపై వారు నిలబడే విధంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయడం, ఉచిత వైద్య శిభిరాల ఏర్పాటు, విధ్యార్ధులకు నోటు పుస్తకాల పంపిణీ, వంటి కార్యక్రమాల తో పాటు ప్రతి ఏడాది వేసవి కాలం అంతా నియోజక వర్గం లోని అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తూ, కంటోన్మెంట్ వాసులకు అండగా నిల్చిన శ్రీగణేష్ తాజాగా 450 మంది ఆటో డ్రైవర్లకు ఉచిత ప్రమాద భీమా కార్డులు పంపిణీ చేసి తన పెద్ద మనసును మరోసారి చాటుకున్నారు. ఆదివారం రాయల్‌లీ ప్యాలెస్ లో శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత ప్రమాద భీమా కార్డులను ఆయన ఆటో డ్రైవర్లకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఖార్ఖానా, సిక్‌విలేజ్, అన్నానగర్, రసూల్‌పురా, హాకీ గ్రౌండ్, గణేష్ టెంపుల్ అడ్డా, తిరుమల గిరి, లాల్ బజార్ అడ్డా, బాపూజీ నగర్, డైమండ్ పాయింట్, స్వామి నారాయణ మందిర్, బాలంరాయి, లోతుకుంట ఆటో స్టాండ్లకు చెందిన ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేటు వెంచర్‌లో ప్లాట్ల ఆక్రమణ

**న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు వినతి**



ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేస్తున్న ప్లాట్ల యజమానులు

దుండిగల్, ఆగస్టు 27 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని జిపిఎ ఆర్ వెంచర్ ప్లాట్ల యజమానులు అదివారం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లను కలిసి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. ప్లాట్ల యజమానులు మాట్లాడుతూ జిపిఎఆర్ వెంచర్‌లోని తమ ప్లాట్లను చింతల యాదగిరి అనే వ్యక్తి ఆక్రమించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఇదేమని అడిగితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు పెడుతానంటూ భయాభ్రాంతులకు గురిచేస్తున్నాడని సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులతో మాట్లాడి చింతల యాదగిరి అక్రమాలపై విచారణ జరిపి తగు చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, ప్లాట్ల యజమానులు పాల్గొన్నారు.

## శ్రావణలక్ష్మికి సుస్వర వీణానాదం వీణాజరి

**తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలాచారి**




సుస్వర వీణానాదం వీణాజరిలో ఒక దృశ్యం

రవీంద్రభారతి, ఆగస్టు 27 ప్రభాతవార్త : వీణ సరస్వతీ దేవి ఆయుధమని, అమ్మవారిని సుస్వర వీణానాద ఝరితో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబిసి ఫౌండేషన్ల ఆధ్వర్యంలో కళాకారిణులు కొలువడం, శ్రావణమాస ఆధ్యాత్మికశోభను గుభాళింపజేసి ధార్మికలో కంలో విహారిపంజేశారని, వీరి గురువులు, నిర్వాహకులు లయన్ లలితారావు, కె.వి.ర మణారావులు ధన్యజీవులని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. పరదేవతా స్వరూపం వీణ అని, వీణ తంతువు వేదాంతానికి ప్రతిరూపం ప్రతీకని, అమ్మవారికి వీణ వాయిద్యమే చాలా ఇష్టమని, తప్పక కరుణిస్తారని సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ అధ్యక్షోపన్యాసంలో ఉద్బోదించారు. ఇలాంటి మహోన్నత ప్రతిష్టాత్మక యజ్ఞతుల్యమైన వీణాఝరి వీనులవిందుగా అందించిన వీణ, సంగీత గురువులు కె.రాము, సీత, వాసుదేవరావు, మాధురి, పద్మజాశర్మ, రంగలక్ష్మి, జయలక్ష్మి, విష్ణుప్రియ, అపర్ణ, జయంతి, లక్ష్మి మనోజ్ఞ, శ్రీప్రజ్ఞలను వేణుగోపాలాచారి, దైవజ్ఞశర్మ, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, లలితారావు, వరుణ్, వసుధల చేతులమీదుగా ఘనంగా సత్కరించి వారి శిష్యులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

## ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : కోట నీలిమ

సికింద్రాబాద్, ఆగస్టు 27 ప్రభాతవార్తః రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని టీపీసీసీ ప్రధానకార్యాదర్శి డాక్టర్ కోట నీలిమ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను అన్ని విధాల మోసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో దళిత గర్జన పేరుతో డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర జరిపారు. బన్సీలాల్‌పేట్‌లోని సీసీనగర్ కాలనీ, ఏబీసీడీ బస్తీల నుండి నల్లపోచమ్మ ఆమ్మవారి ఆలయం వదరకు పాదయాత్ర చేస్తూ స్థానికులతో ముచ్చటించారు. రాజీవ్ గాంధీ దళిత స్కాలర్షిప్ పేరుతో ఇద్దరు దళిత విద్యార్థులకు పై చదువులు చదువుకునేందుకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఇంటింటికి వెళ్ళి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ చేవెళ్ల సభలో దళిత, గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని చెప్పారు. వాటిని పరిష్కరించాల్సిందిగా నీలిమను కోరారు. ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యాకర్తలు పెద్దయెతున్న పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ విద్యలో రాణించాలి

**కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్**



విద్యార్థులకు స్కూలు బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

బేగంపేట ఆగస్టు 27, ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి విద్యలో రాణించాలని, వారు ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని చదువులో ముందుగా సాగినట్లైతే ఏదో ఒక రోజు ఆ లక్ష్యాన్ని తప్పక చేరుకుంటారని రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ అన్నారు. ఆదివారం డివిజన్ లోని పాన్ బజార్ లోని కార్పోరేటర్ కార్యాలయంలో ఆమె 500 మంది విద్యార్థులకు స్కూలు బ్యాగులు, నోట్‌పుస్త కా లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ తల్లి దండ్రులను, ఉపాధ్యా యులను, పెద్దలను గౌరవించాలని సూచించారు. విద్యలో మంచిగా రాణించి రానున్న రోజుల్లో ఉన్నత స్థానంలో నిలబడాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ నియోజకవర్గం బీజేపీ సీనియర్ నాయకులు చీరె సత్య నారాయణ, డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్ పాల్గొన్నారు.

## అమరుల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యం

**ఆదం సంతోష్‌కుమార్**



బస్తీపోరు కార్యాక్రమంలో పాల్గొన్న ఆదం సంతోష్‌కుమార్

సికింద్రాబాద్, ఆగస్టు 27 ప్రభాతవార్తః తెలంగాణ అమరుల ఆకాంక్షలను నెరవేర్చడానికే కాకుండా పాపాత్ముల పరిపాలన అంతమొందించడానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందని టీపీసీసీ ప్రధానకార్యాదర్శి సంతోష్‌కుమార్ అన్నారు. ప్రజల హక్కులను, ఆస్తులను కాపాడడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిచడమే లక్ష్యంగా పార్టీ అడుగులు వెస్తోందని తెలిపారు. బస్తీపోరు కార్యాక్రమంలో భాగంగా సంతోష్‌కుమార్ సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్‌లో శనివారం రాత్రి పర్యటించారు. ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అదం సృజన్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, జయరాజ్, మహేందర్, సతీష్, లడ్డు పాల్గొన్నారు.'

## నార్సింగి పాఠశాల అభివృద్ధిలో శ్రీశైలం సేవలు మరులేనివి

**ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్**

నార్సింగి, ఆగస్టు 27 ప్రభాతవార్త : నార్సింగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన



పాఠశాలలో పనిచేసి మృతి చెందిన ఉపాధ్యాయుడు శ్రీశైలం సంతాప సభను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

విద్యాబోధన అందిచడంలో దివంగత ఉపాధ్యాయులు శ్రీశైలం అందించిన సేవలు మరువలేనివని ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ పేర్కొన్నారు. శ్రీశైలం నార్సింగి ప్రభుత్వ పాఠశాలలో 11.సంవత్సరాలుగా తెలుగు ఉపాధ్యాయుడుగా పని చేస్తూ, ఇటీవలే మృతి చెందారు. ఆయన చిత్రపటాన్ని పాఠశాల ఆవరణలో ఉంచి 200.మంది ఉపాధ్యాయులు ఘన నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో శ్రీశైలం భార్య అనసూయ, కుమారుడు రాజశేఖర్, కుమార్తె శ్రీవాని, టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి రమేష్, ప్రతినిధులు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావ్, గోవర్ధన్ యాదవ్, మహేందర్‌రెడ్డి, ప్రవీణ్, వెంకటప్ప, లోకేశ్వర్, జామ కుషాల్, ఎంఇఓ వెంకటయ్య తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

**జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపిక**

చిక్కడపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రతిష్టాత్మకమైన తెలుగు వ్యవహారిక భాషా పితామహులు గిడుగు వేంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజుకు 'జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించబోతోంది.

## మానవతకు సేవకు ప్రతిరూపం భారతరత్న మథర్ థెరిస్సా

రవీంద్రభారతి, ఆగస్టు 27 ప్రభాతవార్త : మానవతకు, మానవసేవే మాధవసేవ నానుడికి ప్రతిరూపమైన భారతరత్న మథర్ థెరిస్సా 113వ జయంతి వేడుకలను పురస్కరించుకొని వివిధరంగాల్లో విశేష సేవలందిస్తున్న ప్రముఖులకు సేవా రత్న పురస్కారాల ప్రదానోత్సవం రవీంద్రభారతి సమావేశ మందిరంలో ప్రముఖ సంఖ్యాశాస్త్రజ్ఞుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఎస్.వేణుగోపాలాచారి మానవసేవకు ప్రతిబింబమైన మొదటి వరుసలో నిలిచేవారు సేవామూర్తులు వైద్యులేనని, సేవారత్న అవార్డు గ్రహీతల్లో అధికశాతం వారే ఉండడం హర్షదాయకమని, వైద్యుల సేవాతత్పరత, నిస్వార్థం, ప్రాణాలను ఫణ్ణంగాపెట్టి సొంత కుటంబాలను సైతం లెక్కచేయకుండా కరోనా లాంటి దుస్థితిలో రోగులకు అందించిన సేవలు అద్భుతం, అనితరసాధ్యమని, ఎనలేనివని కొనియాడుతూ విశిష్ట అతిథులు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అంకెనపల్లి మల్లికార్జున్‌రావు, రాఘవ, సాయినాథ్, ఆర్.సాయికుమార్ తదితరులతో కలిసి వివిధరంగాల్లో విశేష సేవలందించిన 30మందిని ఘనంగా సత్కరించి సేవారత్న 2023 పురస్కారాలను ప్రదానంచేసి ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సంస్కారం నేర్పని విద్యావిధానం సమాజానికి నష్టం

**ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రామకృష్ణమఠ్ ప్రతినిధి శితికాంతానంద స్వామిజీ**




పసంగిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రామకృష్ణమఠ్ ప్రతినిధి శితికాంతానంద స్వామిజీ

చిక్కడపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త: ప్రస్తుత మన విద్యావిధానం కేవలం ధన సంపాదనకు మాత్రమే అన్నట్లు రూపొందించరని, దీనివల్ల విద్యార్థులలో సంస్కారం లోపిస్తోందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రామకృష్ణమఠ్ ప్రతినిధి శితికాంతానంద స్వామిజీ ఆవేదన వ్యక్తం చేశారు. సంస్కారాన్ని నేర్పని విద్య వల్లనే నేడు సమాజంలో అవినీతి, లంచగొండితనం పెరిగిందని అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో సెయింట్ ఆడమ్స్ స్కూల్ అధినేత, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఎన్.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో 'తల్లిదండ్రులకు అవగామన సదస్సు' జరిగింది. ప్రధానవక్తగా పాల్గొన్న శితికాంతానంద స్వామిజీ మాట్లాడుతూ పిల్లలో ఉన్న ప్రతిభను గుర్తించి వెలుగులోకి తెచ్చే బాధ్యత తల్లిదండ్రులదేనని, పిల్లల్లో ఏకాగ్రతకు ధ్యానం ఉపయోగమని, అది విద్యాలయాల్లో నేర్పించాలని, కానీ తల్లిదండ్రులు కేవలం ర్యాంక్‌లే ప్రధానంగా భావించడం వల్ల నైతిక విలువలు బోధన, మానసిక యోగ వంటివాటి గురించి పట్టించుకోవడం లేదన్నారు. పిల్లలకు అవి నేర్పితే తల్లిదండ్రులు తమ పిల్లలు వైరాగ్యంలోకి వెళ్లిపోతరని భావిస్తున్నారని అన్నారు.

## సమస్యలను పరిష్కరించడంలో కాలనీ అసోసియేషన్ల పాత్ర గొప్పది

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, ఆగస్టు 27 ప్రభాతవార్త: స్థానిక సమస్యలను పరిష్కరిం చడంలో కాలనీ అసోసియేషన్ల పాత్ర గొప్పదని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ జనరలల్ బాడి సమాశం తార్నాకలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ స్థానికంగా ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డా. మోహన్‌రావు సమస్యలపై వారికి వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్య, పార్కుల అభివృద్ధి, రోడ్ల సమస్య, సీనియర్ సిటీజన్స్ కోసం యోగా చేసుకునేందుకు పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని సంస్థల ద్వార విదేశాలకు వెళ్తే విధ్యార్థులకు ఇబ్బందులే



ఎద్యుకేషన్ ఫెయిర్‌లో విద్యార్థులకు వివరాలు వెల్లడిస్తున్న శుభకర్ ఆలపాటి

హైదరాబాద్, ఆగస్టు 27 ప్రభాతవార్త: విదేశాల్లో విద్యనభ్యసించాలనుకునే విద్యార్థులు కొన్ని గుర్తింపు లేని సంస్థల ద్వార విదేశాల కు వెళ్లి అక్కడ ఇబ్బందులు పడుతున్నారని గ్లోబర్ ట్రీ సంస్థ ఫౌండర్ శభకర్ ఆలపాటి అన్నారు. ఆదివారం బంజారాహిల్స్ లోని హాయత్ ప్లేస్‌లో యూఎస్, కెనెడా దేశాలకు సంబంధించన 50కి పైగా ప్రసిద్ధి చెందిన యూనివర్సిటీల ప్రతినిధులకు ఎద్యుకేషన్ ఫెయిర్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రతి మధ్యతరగతి కుటుంబం తమ పిల్లలను ఉన్నత విద్యకోసం విదేశాలకు పంపించాలని కోరుకుంటున్నారని అలాంటి వారు ముందు ఆయాదేశాలు, యూనివర్సిటీలకు చెందిన అన్ని వివరాలు తెలుసుకొని అవగాహన చేసుకొని సరైన సంస్థల ద్వారనే విదేశాలకు వెళ్లాలని సూచించారు. చాలా మంది విద్యార్థులు ప్రాపర్ డాక్యుమెంటేషన్ లేకుండా వెళ్లి అక్కడ అధికారుల విచారణ తరువాత మళ్లి వెనక్కి వస్తున్నారని ఇది అత్యంత భాదకరమన్నారు. ఈ ఎద్యుకేషన్ ఫెయిర్‌లో 500 మందికి పైగా విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# కన్నుల పండువగా కిస్మత్‌పూర్ మల్లన్న బోనాల వేడుకలు

నార్సింగి, ఆగస్టు 27 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో ఆదివారం జరిగిన మహిమాన్విత మల్లన్న స్వామి బోనాల వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకల్లో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, సీనియర్ నేతలు పాపయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, జగదీష్‌లతో పాటు పుర ప్రముఖులు అంతా కలిసి మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కొలిచన వారికి కొంగు బంగారంగా నిలుస్తున్న కారణంగా మల్లన్న స్వామి వేడుకల్లో వందలాది మంది భక్తజనులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారని తెలిపారు. యాదవ సోదరులు తమ సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించేందుకు మల్లన్న బోనాల వేడుకలు ఎంతగానో ఉపకరిస్తు న్నాయన్నారు. పెద్దలంతా మన సంస్కృతి, సాంప్రదయాలు, సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ మన బిడ్డలచేత ఆచరింపచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, యాదవ సోదరులు పాల్గొన్నారు.



బద్రీ విశాల్ పన్నాలాల్ పిత్తీ ట్రస్ట్, హెచ్‌సిసిఎంఎ ప్రతి నిధులు వైద్య శిబిరంలో పాల్గొన్నప్పటి చిత్రం

## ఉచిత మెగా వైద్య శిబిరం

యాకుత్‌పుర, ఆగస్టు 27 ప్రభాతవార్త : పాతబస్తీ చార్‌కమాన్‌లోని అగర్వాల్ కళాశాలలో ఆదివారం బద్రీ విశాల్ పన్నాలాల్ పిత్తీ ట్రస్ట్, ది హైదరాబాద్ కట్‌పీస్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. కంటి, గుండె, ఈఎన్‌టీ, డెంటల్‌తో పాటు పలు రకాల వ్యాధులకు వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బద్రీ విశాల్ పన్నాలాల్ పిత్తీ ట్రస్ట్, హెచ్‌సిసిఎంఎ ప్రతి నిధులు ప్రదీప్ అగర్వాల్, సుధీర్ గుప్తా, అజయ్‌కుమార్ చనానియా, ఎం.సునీల్ కుమార్, శేష్ కుమార్ అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్నిరంగాల్లో ప్రతిభ కనబర్చాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి



బోయిన్‌పల్లిలో బాక్స్‌లంగడీ విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, ఆగస్టు 27 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాలలో ప్రతిభ కనబర్చాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాక్స్‌లంగడీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో ఆదివారం బోయిన్‌పల్లిలోని సెయింట్ ఫీటర్స్ గ్రామర్ స్కూల్‌లో నిర్వహించిన బాక్స్‌లంగడీ పోటీల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్, ఎస్.పి.జి. స్కూల్ చైర్మన్ రణదీర్ రెడ్డి, బాక్స్‌లంగడీ అసోసియేషన్ అధ్యక్షులు ప్రశాంత్, ఉపాధ్యక్షులు వి.ఎస్.ఏ.రాజు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్సే



నేతాజి నగర్‌లో ప్రజా పాదయాత్రలో పాల్గొన్న జూబ్లిహిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఆగస్టు 27, ప్రభాతవార్త : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజలకు అన్ని వేళల అండగా నిలుస్తూ నాయకులు, కార్యకర్తలను అన్ని విధాల ప్రోత్సహించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అనీ జూబ్లిహిల్స్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రగడ్డలో ఎజి కాలనీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. నేతాజీ నగర్, నటరాజ్‌నగర్, సుల్తాన్ నగర్, ప్రాంతాలలో ఇంటింటికి వెళ్ళి స్వయంగా ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అడుగడుగున మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ చైర్మన్ షేక్ అబ్దుల్ సోహెల్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రకృష్ణ, బోరబండ అధ్యక్షులు అశోక్, రహ్మత్‌నగర్ అధ్యక్షులు లియాకత్ ఆలీ, వెంగళరావునగర్ అధ్యక్షులు బిట్లసుశీల్ కుమార్, కబీర్, తిరుపతి, దూడల రవీగౌడ్, అర్జున్, ధనవీర్, శివ, సురేష్‌గౌడ్, గోపి పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలను పరామర్శించిన పీవీఆర్**

జూబ్లీహిల్స్ మాజీ శాసన సభ్యులు పీవీఆర్ బోరబండ డివిజన్ పరిధిలో వినాయక రావు నగర్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాట్రాజ్ రమేష్ తండ్రి కాట్రాజ్ మల్లయ్య మృతి చెందటంతో మాజీ శాసన సభ్యులు పీ.విష్ణు వర్ధన్‌రెడ్డి ఆదివారం మల్లయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అంబర్‌పేటను అభివృద్ధి చేసింది కిషన్‌రెడ్డినే

**ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే రాజీవ్ గుమార్**

**సెప్టెంబరు 7న హైదరాబాద్ ముట్టడి: గౌతంరావు**



బిజెపి నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే రాజీవ్ గుమార్, చిత్రంలో డాక్టర్ గౌతంరావు తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 27 ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గంలో కిషన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులే వచ్చే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపిస్తాయని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యే రాజీవ్ గుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆదేశం మేరకు ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చేసిన ఎమ్మెల్యేల పర్యటన స్థానికంగా ముగియడంతో అంబర్‌పేటకు బాధ్యత వహించిన ఉత్తరరపేదశ్ ఎమ్మెల్యే రాజీవ్ గుమార్‌కు ఆదివారం బర్కత్‌పురలోని నగర కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గతంలో అంబర్‌పేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు మాట్లాడుతూ సెప్టెంబరు 7న హైదరాబాద్ ముట్టడికి పిలుపు నిచ్చినట్లు తెలిపారు. డబుల్‌బెడ్‌రూమ్, పెన్షన్లు, ఉద్యోగాలు తదితర సమస్యలపై పార్టీ పిలుపు మేరకు పెద్దఎత్తున హైదరాబాద్ ముట్టడి చేపడతామని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గం ప్రజల గుండెల్లో కిషన్‌రెడ్డి చెరగని ముద్రవేశారని చెప్పారు. ఈ సమావేశంలో గద్వాల జిల్లా ఇన్‌చార్జి బి.వెంకటరెడ్డి, కార్పొరేటర్లు ఎన్.అమృత, కన్నె ఉమారమేష్‌యాదవ్, బి.పద్మా, నల్లకుంట మాజీ కార్పొరేటర్ వనం రమేష్, పార్టీ సీనియర్ నాయకులు కృష్ణగౌడ్, కన్నె రమేష్‌యాదవ్, అజయ్‌కుమార్, నందకిషోర్, సూర్యప్రకాష్‌సింగ్, వినోద్‌కు మార్, అచ్చిని రమేష్, శ్రీధర్, వినోద్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహాంకాళి ఆలయం వరకు 101 బోనాలతో ఊరేగింపు



బోనాలతో ఉజ్జయినీ మహాంకాళి ఆలయం వరకు ఊరేగింపుగా వెళుతున్న ఆదిత్యరెడ్డి

సికింద్రాబాద్, ఆగస్టు 27 ప్రభాతవార్త : మర్రి ఆదిత్యరెడ్డి ఆధ్వర్యంలో కాంపెల్లి హేమలత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమేతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, బస్తీ ప్రజలు ఏర్పాటు చేసిన 101 బోనాలు, సాక ఊరేగింపులో ఎంసీఆర్ఎఫ్ చైర్మన్, టీపీసీసీ సభ్యుడు మర్రి ఆదిత్య రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గం బన్సీలాల్‌పేట్ డివిజన్ చాచానెహ్రూనగర్ సీ క్లాస్ బస్తీ నుంచి శివసత్తులు పూనకాలు, డప్పు చప్పుళ్లు, మంగల వాయిద్యాల మధ్య అమ్మవారి బోనాల ఊరేగింపు జోరుగా సాగింది. ఊరేగింపులో పలువురు మహిళలు, యువకుతలో ముచ్చటిస్తూ ఆదిత్యరెడ్డి ముందుకు సాగారు. ఉజ్జయినీ మహాంకాళి ఆలయంలో బోనాలు సమర్పించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం బన్సీలాల్‌పేట్ మెట్లవావి దగ్గర గల నల్లపోచమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి 21 బోనాలు సమర్పించారు. అనంతరం మర్రి ఆదిత్యరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు బోజన ఏర్పాట్లు జరిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ ఎన్. విఠల్, డాక్టర్ శివకుమార్ లాల్, మనోజ్‌కుమార్, రాజేందర్, శంకర్, నారాయణ, శ్రీనివాస్ ముదిరాజ్, దశరథ్, సురేష్, చక్రం, ప్రభాస్, కృష్ణ, ముదిరాజ్, జగదీష్, విలాస్‌రావ్, శ్యాంముదిరాజ్, సంజయ్ కుమార్, ఆపుల శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ, శైలేష్ గౌడ్, నవీన్‌రాజ్, చందుముదిరాజ్; రమేష్, రాఖీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా మొక్కలు నాటుదాం : కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి



మొక్కలను నాటిన కార్పోరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

సంజీవరెడ్డి నగర్, ఆగస్ట 27, ప్రభాతవార్త : ఇంటింటా మొక్కలు నాటుదాం వాడవాడలో పచ్చదనం నింపుదామని సనత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ కొలను లక్ష్మిబా ల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కార్పోరేటర్ కొలను లక్ష్మిబాల్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పచ్చదనంతో నిండి ఉందని ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపు మేరకు ప్రజలు ఎప్పటికప్పుడు అవకాశం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటుతున్నారని సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్చరల్ డిపార్ట్‌మెంట్ మేనేజర్ జోత్స్న ప్రియదర్శిని, సూపర్వైజర్ సంధ్య, డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, అశోక్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




అత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), ఆగస్టు 27, ప్రభాతవార్త :** చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87వ సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అదివారం అత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. గత 36 యేండ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ముచ్చటగా మూడోసారి పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరిని ఒకరూ అలింగనం చేసుకుంటూ కుటుంబీకుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రంగనాయకసాగర్‌ను సందర్శిం ఎచారు. సమ్మేళనంలో మల్లికార్జున్, తోట నాగరాజు, అకుల దామోదర్ పటేల్, బబ్బురు రాజు, అనంద్, గణేష్‌గౌడ్, రవిగౌడ్, రామస్వామిగౌడ్, బాల్‌రెడ్డి, చిట్టి శశిధర్‌రెడ్డి, బాలరాజు, వెంకటేశం, ఎల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రామచం ద్రారెడ్డి, సుజాత, వాణిశ్రీ, భాగ్యలక్ష్మీ, విజయలక్ష్మీ, తార, గీతమధూరి, శైలజ, తారాబాయి, వెంకటలక్ష్మి, పద్మశ్రీ, శోభరాణి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధంలాంటిది

### ఎంపిటిసిల రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్

**కొండపాక, ఆగస్టు 27, ప్రభాతవార్త**

ఓటు హక్కు ఒక వజ్రాయుధం లాంటిదని దానిని దుర్వినియోగం చేయకుండా ప్రజలు సక్రమంగా ఉపయోగించు కోవాలని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన ఉమ్మడి కొండపాక మండల ప్రజలను కోరారు. ఓటుహక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం పని చేసే నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. ఓటు హక్కును దుర్వినియోగం చేయకుండా ప్రతి ఒక్క ఓటరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉచిత ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత ఓటరు నమోదుకార్యక్రమం కోసం ఆధార్ కార్డు, దరఖాస్తు దారుల తండ్రి లేదా భర్త ఆధార్ కార్డు, 10వ తరగతి మెమో జిరాక్స్ కాపీలతో పాటు మూడు ఫోటోలు, ఫోన్ నెంబర్‌తో సహ కుకునూరుపల్లి బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎకె ఇంటర్ నెట్‌లో ఇవ్వలని సూచించారు.

## ఖాళీగా ఉన్న ప్లాట్లతో ఇబ్బందులు పడుతున్నాం

### - కట్టుకునే వారికి కేటాయించండి

**కొండపాక, ఆగస్టు 27, ప్రభాతవార్త :** లింగారెడ్డిపల్లి ఇందిరమ్మ కాలనిలో ఇండ్లు నిర్మించకుండా ఖాళీగా ఉన్న ప్లాట్లను కట్టుకునే వారి తిరిగి ఇండ్లులేని నిరుపేదలకు కేటాయించాలని మంత్రి హరీష్‌రావు కలిసి వినతి పత్రం అందిచడానికి కాలని వాసులు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఖాళీ ప్లాట్లు ఉండడం వల్ల అక్కడ ఉంటున్న వారికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు అవేదన వ్యక్తంచేశారు. ఆ కాలనిలో నివాసం ఉంటున్న వారి ఇండ్లలోకి ఎలుకలు, పాములు, విష పురుగులు, పంది కొక్కులు తిరుగుతూ కాలని వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని తెలిపారు. ఖాళీ ప్లాట్లల్లో పిచ్చి మొక్కలు, తీగాలు పెరిగి చెత్త చెదారం ఉండి దుర్వాసనతోపాటు ఎన్నో ఇబ్బందులు పడుతున్నని విన్నవించుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్లాట్లను కుట్టుకునే వారికి ఇచ్చి ఇండ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు వివరించారు.

## ఇంటర్మీడియట్‌లో స్పాట్ అడ్మిషన్లు

**కొండపాక, ఆగస్టు 27, ప్రభాతవార్త :** దుద్దెడ గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఎంపిసి గ్రూపులో ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహించనున్నట్లు అ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు పదవ తరగతి మెమో, కుల, ఆధాయ ధృవ పత్రాలతో పాటు ఈ నెల 28న కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

## జలహనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

**నర్సాపూర్, నర్సాపూర్ రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:.**



జలహనుమాన్ ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు తదితరులు

నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోనిజ శ్రావణమాసం శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను, సత్య నారాయణ వ్రతాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను భక్తులు చేత ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ, రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం, పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ, రాజు పంతుళ్ళు, హనుమాన్ దీక్షా గురుస్వామి పత్రాల యాదాగౌడ్ గురుస్వామి, గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, గ్రామ పెద్దలు బిక్షపతి గౌడ్, పత్రాల ప్రభుగౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

### పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 27,(ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ విడుదల చేస్తున్న డిక్లరేషన్‌లతో అధికార పార్టీలకు వనుకు పడుతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా వీర్లపల్లి శంకర్ హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజు రోజుకు ధరలు పెంచుతు సామాన్యుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో విఫలమైయారని అన్నా రు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి మాత్రమే ఇప్పటి ధర్శనమిస్తుందని ఆయన పెర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి అంక్షలు లేకుండ ఇండ్లు, భూములు, రేషన్ కార్డులను ప్రజలకు పంపిణి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీల నాయకులను మభ్యపెట్టి తమ పార్టీలోకి లాకుంటున్నారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, బీసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, మహిళ అధ్యక్షురాలు పిట్ట రజిత, గిరిధర్, శశిధర్, ఎల్లేశ్వర్, సత్యయ్య, బాలయ్య, అంజనేయులు, జితెందర్‌రెడ్డి, నర్సింహులు, సలీం, శేఖర్, అన్వర్, ఖలీల్, పాపయ్య, శ్రీనివాస్, మల్లెష్, వెంకటయ్య, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో రెండవ అతి పెద్దజాతరగా పేరు గాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లికి నిజ శ్రావణ మాసం పురష్కారించుకొని ప్రత్యేక పూజలు జరిపించి, మొక్కులు తీర్చుకోవడానికి ఆదివారం ఉదయం నుండి ఆలయం వద్ద భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు దినం ఉన్నందున ఉదయం నుండి పలువురు ప్రభుత్వ ఉద్యోగస్థులు సైతం తమ కుటుంబ సమేతం తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయాన్నికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ చైర్మెన్ తాళ్ల గోపాల్‌రెడ్డి, ప్రధాన ఆర్చకులు శివప్పలు శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం చేసి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించగా భక్తులు ఓడి బియ్యం పోసి, ప్రత్యేక పూజలు నిర వ్రహించి, తమ మొక్కులను తీర్చుకొవడానికి పెద్దసంఖ్యలో హాజరైనారు. కౌడిపల్లి మండల పద్మశాలి మార్కండేయ సంఘం నాయకులు బోద్దు పెంటయ్య తన కుటుంబ సభ్యులతో ఆలయం విచ్చేసి, అమ్మవారికి ఓడి బియ్యం పోసి, కుంకుమార్చనచేసి మొక్కులుతీర్చుకున్నారు. భక్తులు శివసత్తుల విన్యాసాల నడుమ భక్తులు బోనాలను దప్పు చప్పులతో ఆలయం చుట్టు ఊరేగించి, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మ వారికి బోనం నైవేద్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఓ బి. మోహన్ రెడ్డి తన సిబ్బంది సహాకారంతో గర్భ గుడిలోకి భక్తులకు దర్శినం కల్పించారు. అలాగే ఆలయంకు విచ్చేసిన భక్తులకు ఏలాంటి ఆసౌర్యాలు కల్గకుండ ఈఓ సిబ్బందితో మౌళిక వసతులు కల్పించారు. భక్తులకు ఆలయం ప్రాంగణంలో త్రాగునీటి సౌకర్యాలను అక్కడక్కడ ఏర్పాటు చేయడం వలన నీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఈఓ తెలిపారు. ఆలయ అభివృద్ధికి గాను దాతలు స్వచ్చందంగా విరాళాలను సమర్పించుకొవటానికి ముందుకు రావాలని ఈఓ విజ్ఞప్తి చేశారు. ఏది ఏమైనా రానున్న రోజుల్లో తునికి శ్రీ నల్ల పోచమ్మకు చాల పెద్ద ఎత్తున భక్తులు సందర్శించిడంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు వచ్చే అవకాశాం లేకపోలేదని ఈఓ మోహన్ రెడ్డి ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఆలయం జూనియర్ అసిస్టెంట్ వేంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు బండి సాయాగౌడు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల మహోత్సవ వేడుకలు

**కౌడిపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మండల కేం ద్రమైన కౌడిపల్లిలో ఆషాడ మాసంలో నిర్వహించాల్సిన బోనాల పండుగలను నూతన ఆలయాల నిర్మాణాలతో, పున: విగ్రహ ప్రతిష్టాపనోత్స వాలను జరిగినందున నిజ శ్రావణ మాసం ఆదివారం నాడు మండల సర్పంచుల ఫోరమ్ సంఘ అధ్యక్షులు గ్రామ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల మహోత్సవ వేడుకలను జరిపించారు. గ్రామ దేవతలైన శ్రీ పోచమ్మ, శ్రీ రేణుకా యేల్లమ్మ ఆలయాలను పచ్చటి పందిళ్ల నడుమ పూలతో అందంగా ఆలంకరించారు. ఉదయం నుండి భక్తులు ఆలయాలకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆమ్మవార్లకు జంతు బలి ఇచ్చినారు. సాయంత్రం గ్రామస్థులు సమూహికంగా గ్రామ దేవతలు శ్రీ పోచమ్మ, శ్రీ రేణుకా యేల్లమ్మలకు బోనాలను డిజే సౌండు, దప్పుచప్పులతో శివసత్తుల పూనకాలతో అత్యాంత్య అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు బోనాలలో ఆలయాల చుట్టు ప్రదక్షిణలు చేసి, అమ్మవారి ఎదుట బోనం నైవేద్యాలను సమర్పించి, పిల్ల పాపలతో, పాడిపశువులతో సుఖశాంతిగా జీవించేలా దీవించుమని అమ్మవార్లకు గ్రామస్థులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు ఎంపిటీసి కాలేరు మంజుల శివాంజనేయులు, ఉప సర్పంచ్ చంద్రం శ్రీనివాస్ గౌడు, గ్రామపెద్దలు కాలేరు శివాంజనేయులు, చిలుముల దుర్గారెడ్డి, రాజు రెడ్డి, మహమ్మద్ నగర్ సోసైటీ వైస్ చైర్మెన్ చిలుముల చిన్న చిన్నం రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భుజిరంపేట మల్లేశం, నాయకులు మటూరి శాకయ్య, గౌడిచర్ల పాండు, పిస్కే శేట్టయ్య, అంపటి సత్యనారాయణ, వార్డు సభ్యులు సంబారపు తిరుమల్లేశం, రెడ్డిరాజు, జగన్‌నాయక్, సంధ్యమల్లేశం, కారోబార్ యేల్లం, ఆర్ఎంపి డాక్టర్లు పురుషోత్తం, భుజిరంపేట దుర్గేష్, సంగమేశ్వర్, గ్రామస్థులు, యువజన సంఘాల సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీవైష్ణవి ఆత్మగౌరవ భవనానికి శంకుస్థాపన

**బోడుప్పల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త) :** తెలంగాణా సమాజంలో అన్ని కులాలు, వర్గాల ప్రజలు ఆత్మ గౌరవంతో జీవించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేస్తున్నారని మంత్రులు గంగుల కమలాకర్, చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం పీర్జాదిగూడ నగరంలో చాద్దాత శ్రీ వైష్ణవి ఆత్మ గౌరవ భవణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా సమా జంలో ప్రజలందరూ గౌరవంగా జీవించే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజం దరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, సమాజంలో వెనుకబడిన వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయా కర్‌రెడ్డి, కార్పోరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బంగారు బోన మెత్తుకున్న కవితక్క

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 27, ప్రభాత వార్త:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం మున్సిపల్ గ్రామంలో ఆదివారం జరిగిన గ్రామ దేవతల బోనాల ఉత్సవాలకు విచ్చేసిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో పాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు గ్రామ స్తులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి మహిళలతో కలిసి ఎమ్మెల్సీ కవిత బంగారు బోనం ఎత్తుకుని ఆలయం వరకు నడుచుకుంటూ వస్తుండగా ఆకాశం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించారు. బంగారు బోనం ఎత్తుకుని ఆలయం వరకు చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులకు బోనం ఇచ్చి ఎమ్మెల్సీ అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సం దర్భంగా ఆలయ గర్భగుడిలోకి మంత్రి మల్లారెడ్డితో కలిసి ఎమ్మెల్సీ కవిత వెళ్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రితో పాటు ఎమ్మెల్సీకి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు మంత్రి మల్లారెడ్డితో కలిసి పోచారం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బద్దం మమతరాణిజగన్‌మోహన్ రెడ్డిల నివాసానికి వెళ్లారు. అక్కడి నుండి బోనం ఎత్తుకుని ఆలయానికి చేరుకున్నారు. ఈ సమయంలో పలుమార్లు ఆకాశంలో హెలికాప్టర్ చక్కర్లు కొడుతూ పూలవర్షం కురిపించింది. దీంతో స్థానికులు ఆసక్తిగా తిలకించారు. మంత్రి మ ల్లారెడ్డితో పాటు ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికిన పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, స్థానిక నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బి. అనంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ ఎ. శైలజ తదితరులున్నారు.

### ఘనంగా గడిమైసమ్మ తల్లి బోనాలు

**మేడ్చల్, ఆగస్టు 27. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ భోనాల ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉద యం నుంచే భక్తులు పెద్దఎత్తున దేవాలయానికి తరలివెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూ జలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం అభిషేకం, కుంకుమార్చన, అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. అదే విదంగా భోనాలతో మహిళలు ప్రదక్షణలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం వివిద యువజన సంఘాలు, నాయకులు పెద్ద ఎత్తున ఫలహార బండ్లు, తొట్టెల ఊరేగింపు నిర్వహించి బజాబజంత్రీలతో వివిద కాలనీల నుండి ఆలయా నికి తరలివెళ్లారు.

### ఎరుకల సంఘం తాలుకా సమావేశం

**దౌల్తాబాద్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):** ఎరుకల సంఘం తాలుకా సమావేశాన్ని ఆదివారం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు రాగిరి నర్సిములు మాట్లాడుతూ ఎరుకల సంఘానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించకపోవడం సరైందికాదన్నారు. సంఘాల ఏర్పాటుతో అప్పట్లో దివంగత మాజీ ఎంపీ విఠల్‌రావు ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో ఏకలవ్య కాలనీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎరుకల కులస్తులు ఐక్యమత్యంగా ఉంటూ సమస్యల సాధన కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మద్దూర్, దౌల్తాబాద్, కొడంగల్ మండలాల ఎరుకల సంఘం అధ్యక్షులు కిష్టప్ప, బాల్‌రాజ్, హస్నాబాద్ ఆంజనేయులు, ప్రధాన కార్య దర్శులు ఎరుకలి బాలయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి సుడిగాలి పర్యటన

**మహేశ్వరం, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :** ఒకటి రెండు కాదు ఏకంగా 60 కార్యక్రమాలు ఒకే రోజు చేపట్టి మంత్రి సబితాఇంద్రారెడ్డి సరికొత్త రికార్డు సృష్టించింది. వేల కోట్ల నిధులతో మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ నిరంతరం ప్రజల సమక్షంలోనే గడుపుతున్నారు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఆదివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణాభివృద్ధి శాక మంత్రి కేటీఆర్ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గంలోని రెండు కార్పోరేషన్లు, రెండు మున్సిపాలిటీలలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వర పర్యాటనలో విడుదల చేసిన 150 కోట్లతో రెండు కార్పోరేషన్లల్లో, మున్సిపాలిటీలలో వివిధ అభివృద్ధి పనులు చేపడతాం.. బడంగ్‌పేట్ కార్పోరేషన్‌కు మంజూరు చేసిన 50 కోట్లతో ప్రణాళికలు రూపొందించి త్వరలో పనులకు శ్రీకారం చుడుతాం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్పోరేషన్ పరిధిలో ట్రంక్ లైన్లు, నాళాల నిర్మాణాలతో వరద నీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. నాలాల అభివృద్ధికి 110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయి. తాగునీటి సమస్య లేకుండా చేయడానికి 210 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైపులైన్లు ట్యాంకులు,, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో బడంగ్ పేట్, మీర్‌పేట్, జల్‌పల్లి, తుక్కుగూడల పరిధిలోని 11 చెరువులలో 47 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలే బలం బలగం అని, నియోజకవర్గ సమగ్రాభివృద్ధి తన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సంపూర్ణ సహకారంతో గతంలో చేసిన వాగ్దానాలతో పాటు చేయకున్న వాటిని కూడా నెరవేర్చి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. సంక్షేమం అభివృద్దే నినాదాలుగా విధానాలుగా రెండు కళ్లలాగా చూస్తూ మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపాటానికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం, విద్యుత్, చెరువుల సుందరీకరణ, నాళాల అభివృద్ధి, దేవాలయాలు, దర్గాలు, చర్చిల అభివృద్ధి రోడ్లు లైట్లు తాగునీరు, డ్రైనేజీలు, అర్బన్ పార్కులతో పాటు నియోజకవర్గంలో అన్ని రంగాల అభివృద్ధికి బాటలు వేస్తున్నాం అన్నారు. నియోజకవర్గానికి వేల కోట్ల నిధులు ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరొక సారి ఆశీర్వదించాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. రైతు బంధు, భీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు, దళిత బంధు, బీసీ, మైనార్టీ, బంధు, గృహ లక్ష్మీ, డబుల్ బెడ్ రూం, పేదలకు ఇళ్ల స్థలాల లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కేసీఆర్ సర్కార్‌కు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. కాలనీల్లో సమస్యలు తీర్చటానికి, మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి వస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న ఆయా కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు, మంగళహారతులు పడుతున్న మహిళామణులు. ఆయా డివిజన్లకు కోట్లాది రూపాయల నిధులు తెచ్చి వాటి రూపురేఖలు మార్చుతున్న మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న కార్పోరేటర్లు, ఒక ప్రత్యేక విజన్‌తో నియో జకవర్గంపై ఉన్న పూరినత అవగాహనతో మంత్రి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిలో మంత్రికి మరెవరూ సాటి రారని, నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజల మనిషిగా నిలుస్తున్నారనాన్నరు. ఏ ఒక్క రంగం అని కాకుండా అన్ని రంగాల సమగ్రాభివృద్దే ధ్యేయంగా మంత్రి సబితాఇంద్రారెడ్డి ముందుకు వెళ్తూ ప్రజల ఆశీస్సులు పొందుతున్నారని పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, పార్టీ ఫ్లోర్ లీడరు అర్జున్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ యాతం పవన్, ఆయా డివిజన్ల కార్పోరేటర్లు కవితరామిడి రాంరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, ముత్యాల లలితకృష్ణ పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై సమిష్టిగా ఉద్యమిద్దాం

### -ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):** ముదిరాజ్‌లు సమిష్టిగా తమ హక్కులకై ఉద్యమించాలని జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, యూత్ అధ్యక్షుడు హేమ సురేష్ అన్నారు. జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో ఆదివారం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ శాతం జనాభా ఉన్న ముదిరాజ్‌ల హక్కులు అన్ని పార్టీలు కాలరాస్తున్నాయని, సమిష్టి కృషితో మన హక్కులను సాధించుకొని రాజకీయంగా, విద్య పరంగా అభివృద్ధి చెందాలన్నారు. జనాభాలో మేమెంతో మాకంత...జనాభాలో ముదిరాజ్‌లు ఎంత శాతం ఉన్నారో అంత శాతం చట్ట సభల్లో సీట్లు కల్పించాలని, అదేవిధంగా అన్ని రంగాలలో ముదిరాజ్‌లకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని అన్నారు. అనంతరం జగదేవ్‌పూర్ గ్రామ ముదిరాజ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షునిగా కోనమైన బాలయ్య, యువజన అధ్యక్షునిగా శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలు బచ్చలి సంతోషలు ఎన్నికయ్యారు.



జగదేవ్‌పూర్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం దృశ్యం

ఈ సందర్భంగా వారికి సంఘం నాయకులు నియామక పత్రాలను అందజేశారు. అంతకు ముందు అన్ని గ్రామాల్లోని ముదిరాజ్ సంఘాల నాయకులతో కలిసి ఎల్లమ్మ ఆలయం నుండి సభ స్థలం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం ముఖ్య సలహాదారుడు బలరాం, మహిళా అధ్యక్షురాలు కొన్నె జయమ్మ, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రవి, కరుణాకర్, నర్సింలు, మల్లేశం, కదుర్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, చంద్రం, యూత్ ఉపాధ్యక్షుడు సాయికుమార్, రాజు, ప్రధాన కార్యదర్శులు తీగుళ్ళ బాలకిషన్, చెక్కల పరమేశ్వర్, బరిగె చంద్రశేఖర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు లింగాల బిక్షపతి, లావణ్యమల్లేశం, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావుపై అభిమానాన్ని చాటిన సర్పంచ్

**బెజ్జంకి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తోటపల్లి గ్రామ సర్పంచ్ బోయినిపల్లి నర్సింగరావు అదివారం రాష్ట్ర ఆర్థిక, అరోగ్య శాఖ మంత్రి తోటపల్లి వాస్తవ్యులు తన్నీరు హరీష్‌రావుపై అభిమానాన్ని చాటుకున్నారు. అదివారం తోటపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు స్వంత ఖర్చులతో సిఎం కెసిఅర్, మంత్రి హరీష్‌రావు ఫోటోలతో కూడిన గొడుగులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింగరావు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావును అదర్శంగా తీసుకొని ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎంబరి మమత, ఎంపిటిసి నల్లగొండ లక్ష్మీ, వార్డు సభ్యులు పోలవేణి రాములు, రేవోజు శ్రీనివాస్, ఉట్ల వెంకట స్వామి, నాయకులు ఎంబరి సతీష్, నల్లగొండ నర్సయ్య, ముద్దాల నర్సయ్య, రేవోజు నాగరాజు, అమ్మిగల్ల సురేష్, కొన్నే అనిల్, మడ్డి సందీప్, పోలవేణి శ్రవణ్, గ్రామస్తులు, యువకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న భక్తులు

**కొమురవెల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** మండల కేం ద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి శ్రావణమాసం రెండో అదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని మొక్కులుచెల్లించుకున్నారు. బోనాలు నిత్యకళ్యాణం, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మకు బోనాలు పట్నాలు వేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అలయ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అలయ ఈవో బాలాజీ, ఏఈవో అంజయ్య, కత్తి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ సూపరింటెండెంట్ నీల శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది సిద్దప్ప, విజయ్‌కుమార్, వెంకటచారి, మాధవి, నర్సింలు, బత్తిని నవీన్, ఎండి. హైమత్, అలయ అర్చకులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ముక్కెర రామచంద్రం రెండు సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విషయాన్ని తెలుసుకున్న 2001-03 విద్యాసంవత్సరానికి చెందిన విశ్వతేజ జూనియర్ కళాశాల స్నేహితులు ఆదివారం మిత్రున్ని కలిసి రూ.45వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా పిల్లల చదువుల నిమిత్తం పుస్తకాలను, విద్య సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో పాటు కలిసి చదువుకున్న మిత్రుడు ఆర్థిక ఇబ్బందులు చూడలేక తమవంతు సహాయం అందజేసి అండగా నిలిచామన్నారు. సంపాదించిన దానిలో ఇతరుల సహాయార్థం కొంత ఉపయోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గులాం అహ్మద్, విజయ్, గణేష్, నవీన్, రవీందర్, నర్సింహ్మారెడ్డి, నర్సింలు, జగదీష్, అమర్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డికి మాతృ వియోగం

### పరామర్శించిన మంత్రి హరీష్‌రావు

**కొండపాక, ఆగస్టు 27, ప్రభాతవార్త :** డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి తల్లి చిట్టి లక్ష్మి ఆనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామం కొండపాకలో డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడ్డిని పలువురు నాయకులు మనోధైర్యంగా ఉండలని ఓదర్చారు. మృత దేహం పై పుష్ప గుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపిటిసిల మండల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, సర్పంచ్ ముస్యాల కనకయ్య, మల్లేశం, చిరంజీవి, ఆరుట్ల కనకయ్య, మంచాల కనకరాములు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు బిఆర్ఎస్ నాయకుల స్వాగతం

**శామీర్‌పేట, ఆగస్టు 27, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కవితకు శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు, పలువురు పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగ స్వాగతం పలికారు. ఆమెతో పాటు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి కూడ పాల్గొన్నారు. ఆదివారం మధ్యాహ్నం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, అలియాబాద్ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీకి చెందిన నాయకులు పాల్గొని ఎమ్మెల్సీ కవితకు ఘనంగ స్వాగతం పలికారు. అలియాబాద్ చౌరస్తా వద్ద సిఎంఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన విందు కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత విచ్చేశారు. ఎమ్మెల్సీ కవితనే మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి స్వాగతం పలికి సన్మానించగ, తిరిగి ఆయనను ఎమ్మెల్సీ కవిత శాలువాతో ఆయనను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగ బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో విచ్చేసి ఆమెకు ఘనంగ స్వాగతం పలికారు. మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డిలు ముందుగానే విచ్చేసి ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికారు. శామీర్‌పేట, మూడుచింతల పల్లి మండలాల బిఆర్ఎస్ నాయకులు, తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొని ఎమ్మెల్సీ కవితను కలుసుకుని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డితో పాటు శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, సర్పంచులు గుర్క కుమార్‌యాదవ్, ఎస్.మోహన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, కెసిఆర్ సేవాదళం రాష్ట్రకార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్, బిఆర్ఎస్ నాయకులు బి.నర్సింహ్మారెడ్డి, నందుగౌడ్, తుంకి రమేశ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 29 నుంచి ముర్షద్ దర్గా ఉర్సు ఉత్సవాలు

**తాండూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తాండూరు పట్టణంలోని ముర్షద్ దర్గాలో హజరత్ సయ్యద్ అబ్దుల్ కరీం సాహెబ్ ఖిల్లా చిష్తి, ఖలందరి, మిర్జాయి రహమతుల్లా ఆలై 77వ ఉర్సు ఉత్సవాలు, హజ్రత్ సయ్యద్ అబ్దుల్ సలీం పాష సాహెబ్ ఖిల్లాచిష్తి ఖలందరి మిర్జాయి రహమతుల్లా అలై వ17 ఉర్సే షరీఫ్ ఉత్సవాలు ఈనెల 29 మంగళవారం నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు సయ్యద్ అబ్దుల్‌గని పాష తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జల్సాతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. బుధవారం సాయంత్రం 7గంటలకు గంధం కార్యక్రమం, గురు వారం దీపోత్సవం, రాత్రి ఖవ్వాలి, శుక్రవారం నమాజ్ బాద్ ఫజర్ తిలావత్, దివ్యఖురాన్(పాతేహా) కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు ఉత్సవ కమిటి ప్రతినిధులు సయ్యద్ అబ్దుల్ గఫూర్ పాష, సయ్యద్ అబ్దుల్ ఖుర్షీద్ పాష, సయ్యద్ అబ్దుల్ అన్వర్ ఫాష, అబ్దుల్ జావిద్ పాషలు వెల్లడించారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరోవైపు ఈ ఉత్సవాల్లో తాండూరు పట్టణంతో పాటు వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. అదేవిదంగా కర్ణాటకలోని పలు ప్రాంతాలనుంచి వందలాదిమంది భక్తులు ఉర్సు ఉత్సవాల్లో పాల్గొంటారు.

## జనం మెచ్చిన పథకం 'కళ్యాణలక్ష్మీ'

### ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**కొందుర్గు, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ము ఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో అడుగడుగునా మానవీయ విలువలు ప్రతిబింబించాలని బావించి పేద ఆడపిల్లల పెండ్లికి ఆర్థికంగా సహాయ పడేల నే సదాశయంతోనే ప్రవేశపెట్టిన జనంమెచ్చిన పథకం కళ్యాణ లక్ష్మీ అని ఎమ్మెల్యేయ అంజయ్య యాదవ్ కొనియాడారు. ఆదివారం మండల కేంద్రంలోని జీఎం పటేల్ ఫంక్షన్ హాల్లఓ కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అక్కడే 37వ సౌత్ ఇండియా కుంగ్‌ఫూ చాంపియన్ షిపు కరాటే పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ... రాష్ట్ర ప్రజలందరి ముఖాలలో చిరునవ్వు చూడాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాల సంక్షేమ, ఉపాధి అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలుపరు స్తున్నారని ఎమ్మెల్యే వివరించాఉ. అంతకుముందు మండల పరిధిలోని తిర్మన్‌దేవునిపల్లి తారు రోడ్డు నిర్మాణనం పనులు శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ ఆవరణలో గ్రామ పంచాయతీలకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోతురాజు జంగయ్య, జడ్పీటీసీ ఎదిరా రాగ మ్మ, బంగారు స్వరూప సర్పంచులు కావలి ఆదిలక్ష్మీయాదయ్య, శ్రీధర్‌రెడ్డి, కుమ్మరి బాల్‌రాజ్, నర్సింహ్మారెడ్డి, నాయకులు, రామకృ ష్ణ,, గోపాల్, సుందరయ్య, పవన్ కుమార్, జగదీశ్వర్‌గౌడ్, యాదగిరి, కుమార్, రెడ్డి నర్సింలు, పి.చంద్ర శేఖర్, రాములు, హాఫీజ్, శంకర్‌గౌ డ్, గోపాల్ నాయక్, కరాటే రమేష్, వి.మోహా న్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త:** మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 40 కుటుంబాలకు చెందిన మైనా రిటీలు కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో సిఎం కేసీఆర్ మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మైనారిటీల్లోని పేదలు, నిరుద్యోగులకు సొంత వ్యాపారాలు నిర్వహించుకోవడానికి మైనారిటీ బంధు పథకం కింద లక్ష రూపాయల ఉచిత గ్రాంట్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీ పంతులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీ రమేష్, ఎంపీటీసీలు వీణ సుభాష్‌గౌడ్, దత్తు, నాయకులు విగ్రం వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్ కుమార్, పున్నయ్య, చాకలి నారాయణ, పార్టీలో చేరిన మైనారిటీ నాయకులు గాజుల బుజ్జి, షఫీ, షఫీయోద్దీన్, ఖాదర్, ఇబ్రహీం, సాజిద్ పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీకి తరలి వెళ్లిన కమలనాథులు



బైక్ ర్యాలీకి తరలి వెళ్తున్న బీజేపీ శ్రేణులు

**కొల్చారం, ఆగస్టు 27ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గంలో బీజేపీ ప్రవాస్ యోజనలో భాగంగా ఆదివారం నిర్వహించిన మహా బైక్ ర్యాలీకి కొల్చారం మండలం నుండి కమలనాథులు పెద్దఎత్తున తరలి వెళ్లారు. బీజేపీ మండల అధ్యక్షులు పాతూరు దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొల్చారంతోపాటు మండలంలోని పైతర, తుక్కాపూర్, మాందా పూర్, ఎనగండ్ల, వరిగొంతం, కోనాపూర్, రంగంపేట, అంసానిపల్లి, చిన్న ఘనపూర్, రాంపూర్, కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి, నాయిని జలాల్‌పూర్ గ్రామాలకు చెందిన కమలనాథులు బైక్‌లపై భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధా నాలను అవలంభిస్తుందని, అందుకు వ్యతిరేకంగా పోరాటం చేసి రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి గతిన గుణపాఠం చెప్పి బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు చౌరిగారి భాస్కర్, రాజేందర్, తమ్మలి సంతోష్, దుర్గపతి, బీజేపీ మండల ప్రధాన కారర్యదర్శి పుట్టి ప్రకాష్, పైతర బూత్ అధ్యక్షులు కోరంపల్లి సురేష్, నాయకులు బండల సత్తి, కావేశ చారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చనలు



సామూహిక కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు

**పెద్దశంకరంపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త:** శ్రావణ మాసం పురస్క రించుకొని పెద్దశంకరంపేటలోని ఆర్యవైశ్య భవనంలో మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆదివారం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పూజారి రాయల కృష్ణ శర్మ వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణల మధ్య వాటిని ఆచరిస్తూ మహిళలు సామూహికంగా అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దశంకరంపేట వైస్ ఎంపీపీ కన్నయ్యగారి లక్ష్మీ, మండల ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన, చకిలం విశాల, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు బూత్‌లను పరిశీలించిన తహసీల్దార్



బీఎల్‌వోలను వివరాలు అడిగి తెలుసుకుంటున్న తహసీల్దార్

**కొల్చారం, ఆగస్టు 27 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆదివారం కొల్చారం తహశీల్దార్ మహమ్మద్ గఫార్ మియా పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ లిస్టులో పేరు లేని వారు తప్పకుండా ఓటరుగా నమోదు కావాలన్నారు. మార్పులు చేర్పులు, తప్పుల సవరణకు బీఎల్‌వోలను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కరెంటు ఉమ రాజాగౌడ్, ఆర్ఐ ప్రభాకర్, అంగన్వాడీ టీచర్లు నీరజ. బీఎల్‌వోలు స్వరూప తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ తల్లికి ఎమ్మెల్యే పరామర్శ

**చౌటకూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మండలంలోని వెండికోల్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తల్లిని అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ ఆదివారం పరామర్శించారు. కార్యక్రమంలో చెక్రియల్ సర్పంచ్, ఎంపిపి ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ నాయకులు, క్రాంతి సేన యూత్ బాధ్యులు, అంబేద్కర్ యూత్‌అధ్యక్షులు బి.కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-బిఆర్ఎస్ సమవేశంలో నాయకుల తీర్మానం**

**మునిపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** అందోల్ నియోజకవర్గంలో కొనసా గిన అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింట్లో అవగాహన కల్పించాలని బిఆర్ఎస్ నాయకులు తీర్మానించుకు న్నారు. ఆదివారం మండలంలోని పెదలోడి గ్రామంలో యువతతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యవత అధ్యక్షులు ఆనంద్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయకుమార్, మాజీ ఎంపి టిసి సభ్యులు వెంకటేశం, అశోక్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలను ప్రభుత్వ పథకాలపై చైతన్య పర్చాల్సిన అవసరం ఉందని, మరో మారు అందోల్ శాసన సభపై బిఆర్ఎస్ జండా ఎగిరేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ యువత అధ్యక్షులు నరేష్, మొగులయ్య, గ్రామ ఉప సర్పంచ్ జగదీశ్వర్, నాయకులు ఎం.బసవరాజ్, జి వీరన్న, ప్రహ్లాద్, ఎంసిహెచ్ స్వామి, సుందర్‌రాజ్, పి రాములు, రమేష్, యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.



పెదలోడిలో సమావేశం అయిన బిఆర్ఎస్ యువ నాయకులు

# ఊరూరా ఓటర్ల నమోదు ప్రత్యేక కేంద్రాలు

**2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాల ఏర్పాటు.. ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**కొల్చారం, ఆగస్టు 27 ప్రభాతవార్త:** ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన ఆదివారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను (నెం-3,4) జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఈనెల 21న విడుదల చేసిన ఓటరు ముసాయిదా జాబితా ప్రతి గ్రామంలో పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ వోల వద్ద సిద్ధంగా ఉటుంద న్నారు. ఓటర్ లీస్ట్‌లో తమ పేర్లను చెక్ చేసుకో వాలని, తమ పేర్లు లేకపోతే కొత్త ఓటరుగా నమోదు కోసం బీఎల్‌వోకు ఫామ్-6 ఫారం నింపి దరఖాస్తు అందజేయాలని అన్నారు. మార్పులు, చేర్పులు ఉంటే ఫామ్-8 తీసుకుని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరణించిన వారి పేర్లను తొలగించడానికి ఫామ్-7 ఉపయోగించాలని అన్నారు. ఓటర్ గుర్తింపు కార్డు పోస్టల్ డిపార్ట్ మెంట్ ద్వారా హోమ్ డెలివరీ అవు తుందని తెలిపారు.



ఓటరు నమోదుపై తహసీల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ రాజర్షిషా

ఏఈఆర్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు అందుబాటులో ఉంటారన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో యువతలో చైతన్యం నింపేం దుకు భారత ఎన్నికల సంఘం అనేక ప్రత్యేక కార్య క్ర మాలు చేపడుతుందన్నారు. ఈసీఐ, ఆన్‌లైన్ మొబైల్ యాప్‌లోలేదా వోటర్.ఈసీఐ.జీవోఈ.ఇన్ వెబ్‌సైట్ లో కొత్త ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసు కోవచ్చున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటేసే హక్కు భారత ప్రభుత్వం కల్పించిందని, అక్టోబర్ 1,2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతిపౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. భారత ప్రభుత్వం ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక శిబిరా లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం తహశీల్దార్ మహమ్మద్ గఫార్ మియా, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



కరాటే విద్యార్థులను బెల్టులను ప్రధానం చేసి అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

## బసవ సేవ సదన్‌లో విద్యార్థులకు కరాటే పరీక్షలు

**సదాశివపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని బసవ సేవ సదన్‌లో ఆదివారం జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో కరాటే పరీక్షలు నిర్వహించారు. కరాటే పరీక్షలకు జిల్లాలోని జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, పటాన్‌చెరు, సదాశివపేట, ఝరాసంఘం, జోగిపేట, కంది తదితర మండలల నుంచి కరాటే పరీక్షలకు పెద్ద సంఖ్యలో (4 వందల మంది) హాజరై పరీక్షలకు హాజరయ్యారు. కార్యక్రమానికి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై కరాటే పరీక్షలు రాసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. కరాటే పరీక్షలకు హాజరై ప్రతిభ చాటిన విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బ్లాక్, బ్రౌన్, బ్లూ, గ్రీన్, రెడ్ బెల్టులను ప్రధానం చేసి అభినందించారు. కార్యక్రమంలో రైతు సమాఖ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్, వీరేశం, గంట శివయ్య, మహేష్, నర్సింగ్ రావు, అసోసియేషన్ బాధ్యులు సి చందర్ కె శంకర్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘాన్ని బలోపేతం చేస్తాం

**-యువజన కమిటీ బాధ్యులు**

**పాపన్నపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ముదిరాజ్ సంఘాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామాల్లో యువజన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్, యువ జన మండల అధ్యక్షులు పుట్టి కిరణ్‌లు పేర్కొన్నారు. ఆదివారం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని బాచారం, సీతానగరం గ్రామాల్లో ముదిరాజ్ యువజన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల యువజన సంఘం అధ్యక్షులు పుట్టి కిరణ్ కమిటీ బాధ్యులకు నియామకపత్రాలు అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారికి శాలువాలతో సత్కరించారు.

**యువజన కమిటీల వివరాలు...**

బాచారం ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులుగా గౌరగారి అల్లమయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా పోలీసు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా కర్రెల కృష్ణ, కోశాధికారిగా జానకి శ్యామ్, కార్యదంర్శిగా రావుగారి లక్ష్మీనారాయణ, సీతానగరం యువజన సంఘం అధ్యక్షులుగా భూమన్నోళ్ల మల్లేశ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా అంతన్నోళ్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా పోచమ్మ రాళ్ల వేణు, కోశాధికారిగా భూమన్నోళ్ల వెంకటేశం, కార్యదర్శిగా పోచమ్మరాళ్ల బేతయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బాచారం సర్పంచ్ వెంకట్ రాములు ముదిరాజ్, సీతానగరం సర్పంచ్ పోలీసు ఆశయ్య, మాజీ ఎంపిపి అధ్యక్షులు పవవిత్ర దుర్గయ్య, బాచారం ఎంపిటిసి సభ్యులు గణేశ్, అబ్లాపూర్ గ్రామ అధ్యక్షులు సిద్ధిరాములు, గాజుల గూడెం గ్రామ అధ్యక్షులు మల్లేశ్, ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి జెట్టిగారి కృష్ణ, యువజన సంఘం ఉపాధ్యక్షులు నీరుడి మల్లేశ్, గనప్ప, ప్రధాన కార్యదర్శులు కర్రెల వెంకటేశం, చామంతుల కిరణ్, కార్యదర్శులు రొడ్డ రాజు, పోల్కంపేట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భంగపడ్డ ఆత్మకూర్ నాగేష్-పయనం బిజెపి వైపేనా?

**సదాశివపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** సంగారెడ్డి శాసనసభ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు అవకాశం కల్పించడంతో టికెట్టును ఆశించిన ఆత్మకూర్ నాగేష్‌కు బంగపాటు తప్పలేదు. విద్యావంతుడైన ఆత్మకూర్ నాగేష్ శాసన సభ్యుడిగా ప్రజా సేవ చేయాలని కొంత కాలంగా ఆశిస్తూ వచ్చారు. ఆత్మకూర్ నాగేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనిషిగా నియోజకవర్గంలో గుర్తింపు పొందారు. బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆత్మకూర్ నాగేష్ ఆశలపై నీళ్లు చల్లడంతో మనస్థాపానికి గురై మీడియాకు అందుబాటులో లేకుండా పోయారు. ప్రజా సేవే లక్ష్యంగా పెట్టుకున్న ఆత్మకూర్ నాగేష్‌కు బిఆర్ఎస్ అవకాశం కల్పించ కపోవడంతో శాసన సభ తలుపులు తట్టాలన్న ఆశతో ఉన్న ఆత్మకూర్ నాగేష్ భారతీయ జనతా పార్టీలో చేరి పోటీ చేయాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు నియో జకవర్గంలో ప్రచారం జోరందుకుంది. గుజరాత్‌కు చెందిన తన మిత్రుల సహకారంతో బిజెపి జాతీయ, రాష్ట్రనాయకులతో టచ్‌లో ఉన్నట్లు నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. తనకు బిజెపి అవకాశం కల్పిస్తే విజయం ఖాయ మని ఆత్మకూర్ నాగేష్ మిత్రులు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న లింగాయత్‌లు, యువత అండదండలు తనకు అండగా ఉంటారని ఆత్మకూర్ నాగేష్ బలంగా నమ్ముతున్నట్లు ప్రచారం జోరందుకుంది.

## మృతుడి కుటుంబనికి ఆర్థిక సహాయం

**కొండపాక, ఆగస్టు 27, ప్రభాతవార్త**

కొండపాక గ్రామానికి చెందిన రేపాక కనకయ్య తండ్రి పర్శరాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ మృతుని కుటుంబ సభ్యులను పరామరి ్శంచి ఓదర్చారు, అనంతరం నిరుపేద కుటుంబ కావడంతో అంత్యక్రియల కోసం రూ॥ 10 వేలు ఆర్థిక సహాయంగా అందించారు.

## ఏడుపాయల్లో భక్తుల సందడి

**పాపన్నపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పవిత్ర శ్రావరణ మాసం ఆదివారం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం భక్తులతో సందడి మారింది. ఆదివారం సెలవు రోజుతో పాటు శ్రావణ మాసం కావడతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తమ పిల్లాపాపలతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలను అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమార్చన, ఓడిబియ్యం నింపడం తదితర పూజా కార్యక్రమాలు అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్ కుమార్, నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్‌లు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాలను ఎస్ఐ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తగు బందోబస్తును నిర్వహించారు.

## కేతకి ఆలయంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ పూజలు

**ఝరాసంగం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర వైద్య మౌలిక సదుపా యాల సంస్థ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాదప్రక్షాళన చేసుకుని ఆలయ గర్భగుడిలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా శ్రీనివాస్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్‌కు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసదాలు అందింఇ శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, బిఆర్ఎస్ నాయకులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## రేవణ సిద్దేశ్వర ఆలయంలో పూజలు

**ఝరాసంగం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** శ్రావణ మాసం ఆదివారాన్ని పురష్కరించుకుని శ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి రుద్రాభిషేకం, పత్రి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు జహీరాబాద్ జైగురు దత్త టీం సభ్యుల, సూర్యోదయ డెవలపర్స్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ వీరిష శివకుమార్ స్వామి సహకా రంలో ప్రసాద వితరణ(అన్నదానం) నిర్వహించారు.కార్యక్రమంలో సుజాత దత్తానందర్‌రెడ్డి, పోలీస్ ప్రవీణ్‌పాటిల్, బిఆర్ఎస్ యూత్ నాయకులు రాయికోడ్ మండల ప్రశాంత్‌పాటిల్, పరమేష్‌పాటిల్, చెన్నప్ప, జనార్ధన్ రెడ్డి, విష్ణు, రాజు పటేల్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంగారెడ్డిలో కురుమ యువత సమావేశం

**సదాశివపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా కురుమ యువత ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి జిల్లాలోని కురుమ యువకులు, కుల పెద్దలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కురుమ సంఘం యువత జిల్లా అధ్యక్షులు కె ప్రవీణ్‌కుమార్ కురుమ సూచించారు. ఆదివారం పట్టణంలో నిరసన కార్య క్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై కుల పెద్దల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రానున్న శాసనసభ ఎన్నికలను పురష్కరించుకుని ప్రకటిం చిన అభ్యర్థులలో ఏ ఒక్కరు కురుమ కులానికి చెందిన వారు లేరని, ఇది కురుమలను అవమానం చేయడం కాదా అని ప్రశ్నించారు. కురుమలను ఓట్లేసే యంత్రాలుగానే చూస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి తమ నిరసన తెలిపేందుకే నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, కార్యక్రమం విజయవంతం అయ్యేలా కురుముల తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఉదయం 10 గంటలకు సంగారెడ్డి పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ర్యాలీగా సంగారెడ్డి చౌరస్తాలో నిరసన తెలుపడం జరుగుతుందన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**చౌటకూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధుల కుటుంబాలను ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదివారం పరామర్శించారు. లింగంపల్లి గ్రామానికి చెందిన వెంకటకిష్టాపూర్ ఎంపిటిసి సభ్యురాలు శేషగైడెం మల్లమ్మ భర్త రాములు, వెండికోలు గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ భోజన్నగారి శ్రీనివాస్‌గౌడ్ తల్లి కస్తూరి, బిఆర్ఎస్ చక్రియాల్ గ్రామ అధ్యక్షులు తుంగె అనంత్ తల్లి శంకరమ్మలు ఇటీవల అనారోగ్యంతో కానరాని లోకాలకు చేరిపోవడంతో విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లోని బాధితులకు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి ఉపాధ్యక్ష, కార్యదర్శులు చౌకంపల్లి శివకుమార్, నాగులపల్లి శ్రీహరి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బక్కారెడ్డి కిష్టారెడ్డి, నాయకులు దేవుని గోపాల్, బేగరి అశోక్, ఏర్పుల రాజేందర్, సునీల్ తెంగె మల్లేశం, బుచ్చాగౌడ్, నీరుడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 27 ప్రభాతవార్త:** అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ చరిత్ర సృష్టించిందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు చౌదరి సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, మూడవత్ అశోక్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ స్వాగ తిస్తూ అంబేద్కర్, మల్లిఖార్జున ఖర్గేల చిత్రపటా లకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సుప్ర భాతరావు, మ్యాడం బాలకృష్ణ మాట్లాడుతూ, దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులతో పాటు సంక్షేమ పథకాలను ఆందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాల ఆలోచన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి కలిగితే దానిని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది మాత్రమేనని వారు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు రమేష్‌రెడ్డి, హఫీజ్ మొల్సాబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ రైతు, యువజన, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను చారిత్రాత్మకమైనవన్నారు.



అంబేద్కర్, మల్లిఖార్జున ఖర్గే ఫోటోలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రతి అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించేం దుకు ఇక ఊరూరా ప్రచారం చేపడతామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్య నారాయణగౌడ్, ఎంపీటీసీ గొండ స్వామి, రామా యంపేట మాజీ పట్టణ అధ్యక్షుల డాకి స్వామి, నాగిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, చిన్నశంకరంపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు కడియాల మల్లేశం, చిన్నశంకరపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రవిచంద్‌నాయక్, రామాయంపేట ఎస్టీ సెల్ అధ్యక్షులు చందర్‌నాయక్, మెదక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్‌చౌదరి, రామాయంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డాకి నాగేందర్, గుండు శ్రీనివాస్, కొండా సంజీవ్, శాంతికుమార్, పెంట్యా నాయక్, ఎం. సంజీవ్, మల్లేష్, శేఖర్, మోహన్, రాంచంద్రం, పవన్, కళ్యాణ్, విశాల్, నితిన్, రాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**కొల్చారం, ఆగస్టు 27 ప్రభాతవార్త:** ఈ నెల 29న ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగంపేట గ్రామంలో 2 కే రన్ నిర్వహిస్తున్నట్లు మండల బీఆర్ఎస్ యువజన అధ్య క్షులు తునుకులపల్లి సంతోష్‌రావు తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులు, మహిళా విభాగాల్లో తొలి మూడు స్థానాలకు బహుమతులు అందిస్తామని, క్రీడల వల్ల శారీరక మానసిక ఉత్సాహం కలుగుతుందని, మారుమూల ప్రాంతాల్లోని యువతకు క్రీడల పట్ల ఆసక్తి కలిగించడానికి ఈ 2 కే రన్ నిర్వహిస్తున్నట్లు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

## నార్సింగిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వవిద్యార్థిని, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నార్సింగి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో స్థానిక మహర్షి దయానంద గురుకులంలో 1999-2000 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఉపాధ్యాయులచే ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థికి జ్ఞాపకార్థం మెమొంటోలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు పండిత్ జి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు సత్యం, బాలరాజు, గోపి, శివశంకర్‌తో పాటు విద్యార్థిని, విద్యార్థులు శ్రీకాంత్‌రెడ్డి, కుమార్‌స్వామి, రజిత, విగ్నేశ్వరి, గంగమణి, బాలాజీ, రాఘవేందర్, సంపత్‌రెడ్డి, వెంకటేశంతోపాటు 50 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. తన తోటి చదువుకున్న విద్యార్ధిని, విద్యార్థుల్లో మృతి చెందిన వారికి సంతాపం తెలియజేశారు. అలాగే మరల 25వ సంవత్సరంలో పాల్గొనేటప్పుడు కటుంబ సభ్యులతో పాల్గొనాలని అన్నారు.

## ఆలయ ముఖ ద్వారం నిర్మాణానికి శ్రీకారం



ఆలయ ముఖ ద్వారం నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని బంగారు మైసమ్మ ఆలయ ముఖ ద్వారం నిర్మాణానికి ఆదివారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. నిర్మాణ పూజా కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేజింతల్ శ్రీదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు, ముఖద్వార నిర్మాణ దాతలు అడ్డగట్ల వెంకటేశం సోదరులు హాజరై భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి పద్మశాలి సేవ సమాజం అధ్యక్షులు అడ్డగట్ల మనోహర్, పట్టణ పద్మశాలి సంఘం అధ్య క్షులు అంబటి విశ్వనాథం, హట్కర్ పేట సమాజ ప్రధాన కార్యదర్శి ఎన్నం మల్లేశం, కోట రవీందర్, శంకర్ బుచ్చిరాములు, చంద్రశేఖర్,శ్రీనివాస్, ప్రహ్లాద్, సదానందం, భూమిని రఘుపతి, నాలుగు వాడల పద్మశాలి ప్రముఖులు నర్సింలు, కొంగరి ప్రభు, గడిల ప్రభాకర్, చింత ఆనంద్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన ఇంద్రకరణ్ నాయకులు



చింత ప్రభాకర్‌ను సన్మానిస్తున్న ఇంద్రకరణ్ బిఆర్ఎస్ నాయకులు

**కంది, ఆగస్టు 27, ప్రభాతవార్త:** సంగారెడ్డి శాసన సభ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు అవకాశం కల్పిస్తూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చందశేఖర్‌రావు ప్రకటించడం పట్ల మండలంలోని ఇంద్రకరణ్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన నాయకులు బైక్ ర్యాలీతో జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని చింత ప్రభాకర్ క్యాంప్ కార్యాలయానికి చేరుకుని శాలువా, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, నాయకులు మల్లేశం, సామేల్, వెంకటేశం, ఈశ్వర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోహీర్ మండలంలో మాజీ మంత్రి పర్యటన

**జహీరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ఈ నెల 28న జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయనున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ సొంత మండలమైన కోహీర్‌లో పర్యటించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు పి.రామలింగారెడ్డి పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు దర్గాలో, చర్చిలో ప్రార్థనలు చేస్తారన్నారు. బడంపేట గ్రామంలో కొలువున్న రాచన్నస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 1 గంటకు తన స్వంత గ్రామమైన రాజినెల్లికి చేరుకుని మధ్యాహ్నం భోజనం చేసి విలేఖరుల సమావేశం నిర్వహిస్తారన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్న దృశ్యం

**సదాశివపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందో త్సహాలతో పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో ఘనంగా జరుపుకు న్నారు. ప్రభుత్వపాఠశాలలో 1993-94 విద్యాసంవత్సరంలో 10వతరగతి లో విద్యను అందుకుని ఆయా రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు ఆదివారం ఒక చోటుకు చేరుకుని తమ స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు.

**నూతన కార్యవర్గం...**

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకుని కార్యవర్గాన్ని నియమించుకున్నారు. కార్య వర్గ అధ్యక్షులుగా పోల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి పట్నం సురేష్, కోశాధి కారిగా జి.విజయకుమార్, గౌరవ అధ్యక్షులుగా పట్లూరి వీరేశలింగం, ఉపా ధ్యక్షులుగా పనేష్, ఎజాస్, శివకుమార్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా కాటిగర్ మురళీధర్, బి మురళీధర్, రుద్ర శ్రీనివాస్, గుండు రవికుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నరసింహారెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తాము చదువుకున్న పాఠశాల అభ్యున్నతికి పూర్వ విద్యార్థులం తమ వంతు సహకారం అందిస్తామని కార్యవర్గ అధ్యక్షులు పోల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## కేబుల్ వైర్ల దొంగను పట్టుకున్న రైతులు

**కొల్చారం, ఆగస్టు 27 ప్రభాతవార్త:** మండలపరిధిలోని కిష్టాపూర్ గ్రామం లో పంట పొలాల వద్ద వ్యవసాయ బోర్ల కేబుల్ వైర్ల చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని ఆదివారం ఉదయం రైతులు పట్టుకున్నారు. రాత్రి సమయంలో వ్యవసాయ బోర్ల కేబుల్ వైర్లను దొంగలు చోరీ చేశారు. కేబుల్ వైర్లను కాల్చి విలువైన రాగి వైర్లను ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లే క్రమంలో రైతులు దొంగను పట్టుకున్నారు. ఇరువురు పారిపోగా, ఒకరు పట్టుబడ్డారు. ద్విచక్ర వాహనంతో పాటు పట్టుబడిన దొంగను పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.